**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.రాజా ఇలాంగో**

**క్రిమినల్ అప్పీలు నెం.794/2016**

**తీర్పు:**

భారతీయ శిక్షా స్మృతి, సెక్షన్లు 376 మరియు 506 క్రింద నేరములపై నిందితుని నిరపరాధిగా,అసిస్టెంటు సెషన్సు జడ్జి, వికారాబాద్, రంగారెడ్డి జిల్లా, ఎస్.సి.నెం.191/2012లో, తేది.17-05-2016న జారీ చేసిన తీర్పుకు వ్యతిరేకంగా, అప్పీలుదారుడు/ ఫిర్యాది , ప్రస్తుత క్రిమినల్ అప్పీలును దాఖలు చేసెను.

ఫిర్యాది, కాలకృత్యము తీర్చుకొనుటకు ఊరు చివరకు వెళ్లగా, అంతకు ముందే అక్కడున్న నిందితుడు (ఆమె యొక్క చిన్న మరిది) ఆమె వద్దకు వచ్చి, పట్టుకొని, ఆమె చీర కొంగుతోనే ఆమె రెండు కాళ్లను కట్టివేసి, నోట్లో గుడ్డకుక్కి మాట రాకుండా చేసి, తన స్వంత ఆటోలో ఆమెను వికారాబాద్ తీసుకువెళ్లి మరియు అక్కడ నుండి, ఆర్.టి.సి. బస్సులో హైదరాబాద్ లోని జియాగుడ తీసుకువెళ్లి, అక్కడ రెండు రోజులపాటు నిర్బంధించెననియు మరియు ఆమె అనుమతి లేకుండానే బలవంతంగా ఆమెను బలాత్కరించెనని, ప్రాసిక్యూషన్ యొక్క కేసు. ఆ తర్వాత, ఆమెతో , ఏదైనా విషమిచ్చి ఆమె భర్తను చంపవలెననియు చెప్పి మరియు ఆమెను వివాహం చేసుకుంటాననియు మరియు ఈ సంఘటన ఎవరికైనా తెలియ చేస్తే ఆమెను చంపుతానని ఆమెను బెదరించి మరియు ఆమెను రోడ్డు మీద విడిచి పెట్టెను.

ఆమె 31-12-2011న ఫిర్యాదు చేసెను ఐ.పి.సి. సెక్షన్లు 366, 343, 376 మరియు 506 క్రింద నేరములపై క్రైమ్ నెం.322/2011గా నమోదు చేయబడెను దర్యాప్తు పూర్తైన తరువాత నేరారోపణల పత్రము దాఖలు చేయబడెను.

విని, సాక్ష్యములు పరిశీలించబడినవి.

ప్రాసిక్యూషన్ కేసును నిరూపించుటకు, పి.డబ్ల్యులు. 1 నుండి 11లు పరీక్షించబడినారు మరియు ఎక్జిబిట్లు పి1 నుండి పి15లు మరియు ఎం.ఓ.1 గుర్తించబడినవి. ప్రతివాదుల వైపు మౌఖిక లేక సాక్ష్య పత్రములు ఏవి ప్రవేశ పెట్టబడలేదు.

ట్రయల్ కోర్టు, సాక్ష్యమును జాగ్రత్తగా పరీక్షించిన మీదట, నిందితుని నిరపరాధియని తీర్పు ఇచ్చెను. దాని వలన బాధించబడిన ఫిర్యాది ప్రస్తుత క్రిమినల్ అప్పీలును దాఖలు చేసెను.

హైదరాబాద్ ఇంటి యజమానియైన, పి.డబ్ల్యు-11గా ఉన్న ఆమె ఇంటిలో నిందితుడు మరియు బాధితురాలు ఉన్నారో, పి.డబ్ల్యు-1/ బాధితురాలు ఒక ఐచ్ఛికంగానే, నిందితుని హైదరాబాద్ మరియు ఇతర చోట్లకు అనుసరించినదను ఆమె యొక్క సాక్ష్యము ప్రకారము క్రింది కోర్టు సరిగానే ఈ నిర్ణయమునకు వచ్చినది. మరియు, పి.డబ్ల్యు.1/బాధితురాలు ఇష్ట పూర్వకమైనది కానట్లయితే, ఆమె అరుపులు పెడబొబ్బలు పెట్టి ఉండేదని, ఆమె మైనరు కాదనియు, మరియు నిందితుని భయంలో ఉండుటకు ఆమె

చిన్న పిల్ల కాదనియు, మరియు, వికారాబాదు నుండిహైదరాబాద్ మరియు జియా గూడాతోపాటు ఆమె మొత్తము ప్రయాణంలో, ఆమె ఎప్పుడు పారిపోవుటకు ప్రయత్నించ లేదని క్రింది కోర్టు సరిగానే పరిశీలించినది, మరియు ఆమె నిందితునితో పాటుగా గదిలో రెండు రోజులు వున్నదనియు, అందచేత, పి.డబ్ల్యు-1/బాధితురాలి వృత్తాంతము నమ్మజాలము.

ఐ.పి.సి.సెక్షన్లు 376, మరియు 306 క్రింద్ర నేరముల కొరకు, నిందితుని నిరపరాధిగా పేర్కొనుటకు క్రింది కోర్టు యొక్క కారణములు, చట్ట ప్రకారము ఉన్నవి, మరియు ఈ న్యాయస్థానం యొక్క జోక్యము అవసరం లేదు.క్రిమినల్ అప్పీలు విఫలమౌతున్నది, మరియు కొట్టివేయబడుటకు అర్హమైనది.

ఆక్రమంలో, క్రిమినల్ అప్పీలు కొట్టివేయబడినది.ఇతర పిటిషన్లు ఏవైనా పెండింగ్ లో ఉంటే అవి కొట్టివేయబడినవి.

**న్యాయమూర్తి, రాజా ఎలాంగో**

తేదీ.29.09.2016